విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 21, డిసెంబర్ 2024

పెద్దయ్య ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర-డోన్ : కామ్రేడ్ ఎస్.పెద్దయ్య ఆశయం సాధనకు కృషి చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కె.రాధాకృష్ణలు అన్నారు. శుక్రవారం డోన్ మండల పరిధిలోని ఎద్దుపెంట గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకులు ఎస్.పెద్దయ్య స్థూపానికి కుటుంబ సభ్యులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.పులి శేఖర్, మండల కార్యదర్శి బి.నారాయణ,మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా, వరదరాజులుఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎద్దుపెంట శాఖ కార్యదర్శి ఎర్రిస్వామి వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు వారు మాట్లాడుతూ డోన్ నియోజక వర్గంలో రెండు కుటుంబాల రాజకీయాల మధ్య వారి అనుచరులైన భూస్వామ్య పెట్టుబడిదారుల దౌర్జన్యాలతో ఎద్దుపెంట,తాడూరు,రామదుర్గం,మిద్దె పల్లె, దేవరబండ, గుండాల, తిరునాంపల్లె,ఇందిరాంపల్లి, చిన్న పూజల,పెద్ద పూజల,కొత్త బురుజు,చనుగొండ్ల, కొత్తకోట గ్రామాలలోని రైతాంగం ప్రజలు పెత్తందారుల దౌర్జన్యాలకు బలై వేట్టి చాకిరి కాపాడుతున్న తరుణంలోపై గ్రామాలలోని ప్రజలకు నియోజ కవర్గంలోని రైతాంగానికి స్వేచ్ఛ స్వాతంత్రం కోసం చదువుల రామయ్య వీకే ఆదినారాయణ రెడ్డి నాయకత్వన పనిచేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సభ్యునిగా చేరిన ఎస్. పెద్దయ్య సీపీఐ పార్టీ లో చేరడం జరిగిందన్నారు.డోన్ మండలంలో భూస్వామ్య పెత్తందారుల దౌర్జన్యాలకు బలవుతున్న ప్రజల గురించి వివరించి ఎద్దు పెంట గ్రామంలో కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసి తమ గ్రామం వరకే పరిమితం కాకుండా చుట్టుపక్కల గ్రామాలలో కూడా జరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపిన ఉద్యమ నేత కామ్రేడ్ ఎస్.పెద్దయ్య అని కొనియాదారు.అక్కడ నుంచి మొదలైన ప్రస్థానం డోన్ నియోజకవర్గంలో ఒక బలమైన శక్తిగా సీపీఐ పార్టీని ఏర్పాటు చేయడంలో ఎస్. పెద్దయ్య పాత్ర ప్రముఖమైనదని వారు గుర్తు చేశారు. నియోజకవర్గంలోని రెండు కుటుంబాల రాజకీయ పెత్తనానికి బలవుతున్న కుటుంబాలను మేల్కొలుపుతూ ఫ్యాక్షన్ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి రూపుమాపణంలో ఎస్. పెద్దయ్య పాత్ర ప్రముఖమైనదని వారు గుర్తు చేశారు. అంతేకాక వారు మరణించేంతవరకు కమ్యూనిస్టుగా ఈ నియోజకవర్గంలోని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు,విద్యార్థులు, యువకులు,కార్మికులు,పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలే పరిష్కారంగా ఉద్యమాలు నిర్వహించారని వారు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో యాపదిన్నె శాఖ కార్యదర్శి పాపారాయుడు, రంగన్న, ఈశ్వరయ్య, జయ రాముడు, మూలింటి నాగేశ్వరరావు, సుధాకర్,కృష్ణ,లక్ష్మీదేవి, మాదన్న,కార్తీక్,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మందుల అమ్మకాలు నిలుపుదల



విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు లోని ఎరువులు పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా శ్రీ సాయి లక్ష్మీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, స్టార్ అగ్రో ఏజెన్సీస్ దుకాణాల రిజిస్టర్లు, రికార్డులు, బిల్ బుక్కులు ఏవో పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రభు త్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగు మందులు అమ్మాలని, ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్య లు తీసుకోవడంతో పాటు షాపు లైసెన్సును రద్దు చేస్తామ న్నారు. ఎరువుల దుకాణం ముందు సూచిక బోర్డును ఏర్పాటు చేసి స్టాక్ వివరాలను బోర్డుపై రోజువారి వివరాలు ఉంచాలన్నారు. పురుగుమందుల రిజిస్టర్లో సక్రమంగా నిర్వ హించాలని, బయో మందులు అమ్మకాలు జరపడానికి జి2 జి3 కచ్చితంగా ఉండాలని ఏవో హెచ్చరించారు. శ్రీ వీరబ్ర హ్మేంద్ర ఫర్టిలైజర్స్ పురుగుల మందు దుకాణంలో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించనందుకు 4 లక్షల విలువ చేస్తే 912 కేజీల పురుగుల మందుల అమ్మకాలను ఏవో నిలుపుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు వ్యవసాయ విస్తర ణ సిబ్బంది రామకృష్ణ నాగలింగం తదితరులు పాల్గొన్నారు.

కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు ఎంపిక

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: కేసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిలకు కృతజ్ఞతలు కేసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ నూతన అధ్యక్షుడు బన్నూరు రామలింగ రెడ్డి తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రతిపాదనకు ఉమ్మడి కర్నూలు, కడప జిల్లా ఎమ్మెల్యేలు ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కించపరుస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బనగానపల్లె సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలో బస్టాండ్ ఆవరణలో సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, శివ బాలకృష్ణ, శివయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని దురుద్దేశంతో మోడీ అమిత్‌షా నేతృత్వంలో మతవాదాన్ని నెత్తికెత్తుకుని బిజెపి పాలకులు వ్యవహరిస్తున్నారని తక్షణమే పార్లమెంట్ నుండి మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బాల సంజీవులు, సీపీఐ సభ్యులు సుబ్రహ్మణ్యం, పెద్ద మునయ్య,పైలట్ మాబు ప్రజా సంఘాల నాయకులు ఎర్రన్న ,రామ కృష్ణ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : గ్రామ సచివాల ఉద్యోగస్తులు బాధ్య తాయుతంగా విధులు నిర్వర్తించి ప్రజల నుంచి మన్ననలు పొందాలని ఎంపీడీవో గోపికృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపాడు గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులు ప్రతి ఇంటికి వెళ్లి జియో ట్యాగింగ్, కుటుంబ సర్వే ప్రగతిని పకడ్బందీగా చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామంలో పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని,నీటి ట్యాంకులను శుభ్రపరచాలని ఆయన తెలిపారు.ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. అనంతరం సచివాలయంలో ఆధార్ క్యాంపును, సీసీ రోడ్స్ ను,అంగన్వాడి సెంటర్‌ను తనిఖీ చేసి పిల్లల హాజరు పట్టికను పరిశీలించారు. పిల్లలకు మెనూ ఆహారం వండి పెట్టి వారికి చక్కగా విద్యను బోధించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పన్న, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం ఎస్పీజీ గ్రౌండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన పిఆర్ ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ప్రభాకర్ ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని నూతన హంగులతో, ఎన్నో వెరైటీలతో ఏర్పాటు చేసిన పిఆర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ ఎస్పిజి గ్రౌండ్ ఆవరణంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, భారీ బహుబలి సెట్టింగ్‌తో హైదరాబాద్ కి వెళ్లవలసిన అవసరం లేకుండా నంద్యాల లోనే ఏర్పాటు చేయడం జరిగిందని చిన్నపిల్లలు పెద్దలు అందరూ ఆహ్లాదకరంగా ఆడుకునే వస్తువులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ అవకాశాన్ని నంద్యాల పట్టణ, చుట్టుపక్కల ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవనగర్ ప్రభాకర్, కొండారెడ్డి, ఉప్పరి సురేష్, జోసఫ్, ఎబినేజర్, దీపక్ రెడ్డి, బుగ్గరాముడు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నియామక ప్రక్రియ వాయిదా

విశాలాంధ్ర-అవుకు: మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామక ప్రక్రియ కోసం వెలువడిన ప్రకటనను వాయిదా వేస్తున్నట్లు మండల ఇన్చార్జి తహసిల్దార్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఖాళీగా ఉన్న నిత్యావసర వస్తువుల పంపిణీ చేయు చౌక దుకాణాల శాశ్వత ప్రతిపాదికన డీలర్ల నియామకం కొరకు జారీ చేసిన నోటిఫికేషన్ ను ప్రస్తుతము పెండింగ్లో ఉంచుతున్నామని అన్నారు. సవరించిన నోటిఫికేషన్‌ను త్వరలోనే వెల్లడిస్తామని అన్నారు. నేటి వరకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిగణలోనికి తీసుకుంటామని అన్నారు. వీరు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.

రామ్‌కో కాలుష్యంపై జాయింట్ కమిటీ పరిశీలన

రెండు రోజుల్లో ఆర్డీవోకు నివేదిక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రాంకో కాలుష్యంపై రైతులు ఫిర్యాదుతో ప్రభుత్వ అధికారులు స్పందించారు. మండలంలోని కలవటాల గ్రామ పరిధిలోని రాంకో సిమెంట్ పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యంతో సాగుచేసిన పంటలకు తీవ్ర నష్టం జరుగుతుండడంతో బాధిత రైతులు ఇటీవల నంద్యాలలోని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రాంకో చుట్టుపక్కల గ్రామాలైన కలవటాల,కొలిమిగుండ్ల, మీర్జాపురం పరిధిలో రైతులు సాగు చేస్తున్న పంటలు కాలుష్యంతో దెబ్బతింటున్నాయి. బాధిత రైతులైన వెంకట లక్ష్మమ్మ తో పాటు 27 మంది రైతులు రాంకో నుండి ఏలుబడుతున్న కాలుష్యంతో పంటల దిగుబడి లేక తీవ్రంగా నష్టపోతున్నామని ఆదుకోవాలని ఫిర్యాదు చేశారు. దీంతో ఉన్నతాధికారులు స్పందించి నంద్యాల ఆర్డిఓ జాయింట్ కమిటీని ఏర్పాటు చేశారు. శుక్రవారం జాయింట్ కమిటీలోని అధికారులు తహసిల్దార్ బాలిశ్వర్ రెడ్డి,అగ్రికల్చర్ అధికారిని బి జ్యోతి, జిల్లా పొల్యూషన్ అధికారి ఏఈ రామకృష్ణ తదితరులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి సాగుచేసిన పంటలను పరిశీలించారు. మొక్కజొన్న కంది బత్తాయి సెనగ తదితర పంటలపై పడిన రాంకోనుండి వెలువడిన దుమ్ము, ధూళి, కాలుష్యాన్ని పరిశీలించారు. పంటలు సాగుచేసిన రైతుల నుండి వివరాలు సేకరించారు. రాంకో సిమెంట్ పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యంతో ఐదు సంవత్సరాలుగా పంటలను నష్టపోతున్నామని రైతులు కమిటీకి తెలిపారు. రైతుల చెప్పిన వివరాలను ఆర్డిఓకు రెండు రోజుల్లో నివేదిక ఇస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

ఎర్ర జెండా ఆశయం కోసం పని చేయాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : మండల పరిధిలోని గురువారం రాచర్ల గ్రామానికి సంబంధించిన దాదాపు 10కుటుంబలు సీపీఐ మండల కార్యదర్శి పి.వెంకటేష్ ఆధ్వర్యంలో సభ్యులుగా చేరారు. సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు వాసులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. వారిని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు మాట్లాడుతూ, ప్యాపిలి మండలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకోవడంలో పాలకులు నిర్లక్ష్యం, ఉపాధి కల్పనలో అలస్వతం ఈ ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమ ఉన్న కేవలం,సీమెంట్ లారీ లోడు దించే లోడింగ్ అనులోడింగ్ చేసే పని తప్ప ఎలాంటి ఉపాధి చూపడం లేదు అని ఆరోపణలు చేసారు. భూములు కోల్పోయిన ఉపాధి కల్పనలో ఎలాంటి ఫలితం లేదు. యువకులు ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులుగా ఉండాల్సిందే తప్ప ఉపాధి లేదు. పాలకులు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం అనేక వాగ్దానాలు చేస్తూ మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవడం తప్ప ఎటువంటి ఉపయోగం లేదు. అందుకే ఎర్రజెండా నచ్చి ప్రజా పోరాటాలకు ఆకర్షితులై ఎర్రజెండా పక్షాన పోరాటం నడపడానికి గ్రామ యువకులు ముందుకు వచ్చినందుకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎర్రజెండా ఆశయం సాధన కోసం ప్రతి ఒక్క గ్రామంలో ఎర్ర జెండా ముందుకు తీసుకొని వెళ్ళాలని, సమస్య ఎక్కడ ఉంటే అక్కడనే సిపిఐ పార్టీ ఉంటుందని సమస్యలు పరిష్కరించేందుకే మేము ముందు ఉంటామని ఆయన అన్నారు.

రాచర్ల గ్రామస్తులు సీపీఐ పార్టీలో చేరిక..

రాచర్ల గ్రామానికి చెందిన దాదాపు పది కుటుంబాలు సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సమక్షంలో ఖాసీం వలి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇమ్రాన్ ఖాన్,మంగలి ప్రసన్న ఆంజినేయులు, దస్తగిరి,ఎస్.హాజీ వలి,సెమిషీర్, షేక్ బాషా, రమేష్ దాదాపు పది కుటుంబాలు సీపీఐలో చేరారు.

తాగునీటి కనెక్షన్ కొరకు ఉద్రిక్తత..

విశాలాంధ్ర - బేతంచెర్ల : పట్టణంలోని బైటిపెట కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్ పైప్ లైన్ విషయంలో ఉద్రిక్తత నెలకొంది. కాలనీకి చెందిన మహిళలు బోరుబావి నుండి మినరల్ వాటర్ ప్లాంట్‌కు తరలించవద్దని కాలనీ వాసులు అడ్డుకున్నారు. నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, సీఐ వెంకటేశ్వరరావు,ఎస్సై రమేష్ బాబు,టీడీపీకి చెందిన నాయకుల ఆధ్వర్యంలో నచ్చచెప్పాలని ప్రయత్నించిన కాలనీ వాసులు ఒప్పుకోలేదు. అదనంగా బోరుబావిని ఏర్పాటు చేసుకొని మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించాలని కాలనీవాసులు కోరారు. ఇక్కడ ఉన్న బోరు బావి నీళ్లతో గేదేలని పోషించుకుంటున్నామని కొంత మంది కాలనీ వాసులు తెలపగా, మరో ప్రక్క పేదలు సురక్షిత మంచి నీరు అందించాలని గతంలో వేడుకోవడంతో సంబంధిత ప్రజా ప్రతినిధులు అదిశ గా ప్రయత్నాలు మొదలు పెట్టి, ప్రక్కనే ఉన్న బోరు బావి నుండి కనెక్షన్ ఇచ్చేం దుకు కృషి చేస్తున్నారు. అనంతరం పైప్ లైన్ వేసి, కనెక్షన్ మాత్రం ఆ కాలనీ ప్రజల అభిప్రాయం మేరకు ముందుకు వెళ్తామని కమిషనర్ తెలపడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ప్రజలు ఎదురుచూడడం కోసమెరుపెంది.

బాబోయ్.. ప్రమాదం

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని అప్పన్నపల్లి గ్రామ సమీపంలో ఉన్న 19వ బ్లాకు ఉపకాలువ పై ప్రమాదం పొంచి ఉంది. ఈ ఏడాది భారీ వర్షాల కారణంగా తెలుగంగ ప్రధాన కాలువకు నీటి ప్రవాహము ఉధృతంగా ప్రవహించడంతో అప్పనపల్లె సమీపంలో 19వ ఉప కాలువ కోతకు గురైంది. దీంతో అప్పనపల్లి నుంచి రైతులు పంట పొలాలు సాగు చేసుకోవడానికి పొలం పనులు నిమిత్తంకాలువ పైనుంచే వెళ్లాల్సి ఉంది. ఈ సమయంలో ఉపకాలవ కోతకు గురి కావడంతో అక్కడ ప్రమాదము జరిగె అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో రైతులు ప్రజలు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.కోతకు గురైన కాలువను వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారమే గ్రీవియన్స్‌డే నిర్వహణ

- సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత
- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 9 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని ఆయన తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమతపడకుండా వారి సమస్యలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే తన లక్ష్యమన్నారు.

సీపీఐ శతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయం నందు 100 సంవత్సరాల ఉత్సవాలను వాడవాడల ఘనంగా నిర్వహించాలంటూ ఆత్మకూరు పట్టణ సీపీఐ తాలూకా కార్యదర్శి టీ.ప్రతాప్ అన్నారు .అదేవిధంగా కమ్యూనిజం ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు యస్.చాంద్ బాషా,లల్లు, మున్సిపల్ నాయకులు ఏ. బిసన్న, రూతమ్మ, ఏపీ మహిళా సంఘం తాలూకా కార్యదర్శి మూర్తి జాబి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం స్టీలు పళ్లెల సేకరణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఉత్తర ప్రదేశ్ ప్రయాగరాజ్ లో జరగనున్న కుంభమేళాలో పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా శుక్రవారం స్టీలు పళ్లెల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్వరూప నగర్ శ్రీకాళికామాత దేవాలయ కమిటీ సభ్యులు 30 కంచాలు (స్టీల్ ప్లేట్స్)ను జయశ్రీ గ్యాస్ నిర్వహకులు (గ్యాస్ పుల్లయ్య)కి అందజేశారు. ఈ సందర్భంగా గ్యాస్ పుల్లయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. కుంభమేళాలో ప్లాస్టిక్ వాడకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా అన్ని ప్రాంతాల నుంచి పళ్లాలు,జనపనార చేతి సంచులను సేకరిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాళికామాత దేవాలయ కమిటీ సభ్యులు బాణాల గోపాల చారి, కృష్ణమాచారి,రామాచారి, పృథ్వి ఆచారి, నాగరాజు, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జియో ట్యాగింగ్ సర్వేపై తనిఖీ

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి శుక్రవారం ఎంఎస్ఎంఈ సర్వేపై జియో ట్యాగింగ్ సర్వేపై వేల్పనూరు గ్రామ సచివాలయాలను ,రేగడ గూడూరు గ్రామ సచివాలయాలను సందర్శించారు. ఆ గ్రామాలలో సిబ్బంది చేస్తున్న జియో ట్యాగింగ్ సర్వేను ఆయన పరిశీలించారు. జియో ట్యాగింగ్ సర్వేను తొందరగా పూర్తి చేసి జాబితా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుంకన్న, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర బ్యూరో -నంద్యాల : గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే డెలివరీ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో గర్భిణీ స్త్రీలను వెనక్కి పంపకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పిహెచ్సి, సిహెచ్సి లలో వైద్య సేవలు మెరుగుపడాలని కలెక్టర్ ఆదేశించారు. ఓపి సంఖ్య పెరగడంతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. మాతృ శిశు మరణాలు సున్నా స్థాయికి చేరుకునేలా వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాలింతలు,గర్భిణీ స్త్రీలలో పౌష్టికాహారాన్ని పెంచడంతో పాటు రక్తహీనతను అధిగమిచ్చేందుకు స్త్రీ శిశు సంక్షేమ అధికారులను సమన్వయ పరచుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో ఎన్టీఆర్ వైద్య సేవలు మెరుగుపడేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గుండె సంబంధిత చికిత్సలు, ఇంజక్షన్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాలం చెల్లిన మందులు, ఇతర వృధా పరికరాలను టెండర్లు పిలిచి వేలం వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటరమణ, డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ పాల్గొన్నారు.

నన్నారి సాగు పరిశీలన

విశాలాంధ్ర - చాగలమర్రి : మండంలోని చిన్నవంగలి గ్రామంలో రైతులు సాగు చేసిన నన్నారి సాగును తూర్పుగోదావరి జిల్లా వెంకటరామన్న గూడెం ఉద్యానవన యూనివర్సిటీ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించారు. శాస్త్రవేత్తలు డా.రంగన్న, డా.ఆదర్శ డా.నాగలక్ష్మిలు గ్రామంలో రైతులు సాగు చేసిన నన్నారి పంటల సాగును పరిశీలించారు. అలాగే మండల సరిహద్దులోని కడప జిల్లా క్రిష్ణంపల్లె గ్రామంలో సాగు చేసిన పంటలను పరిశీలించారు. చిన్నవంగలి రైతులు సాగు చేసే విధానాన్ని, వచ్చే దిగుబడులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు మార్కెటింగ్ సౌకర్యం. లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని రైతులు శాస్త్రవేత్తలను కోరారు. కార్యక్రమం లో విఏఏ శ్రావణి,రైతులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌పై అమిత్‌షా వాఖ్యలు దారుణం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వాక్యాలు దారుణమని కాంగ్రెస్, ఐయుఎంఎల్, జానో జాగో పార్టీ నాయకులు మస్తాన్, మౌలానా అబ్దుల్ సలాం, మహబూబ్ బాషాలు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పాలకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా పరిపాలన కొనసాగిస్తున్నారు కానీ వీరికి రాజ్యాంగం మీద ఎటువంటి నమ్మకం, విశ్వాసం, గౌరవము లేదని, వారి ఆలోచన అంతా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసివేసి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని భావిస్తున్నారని విమర్శించారు.

కాలువలో చెత్త తొలగింపు

విశాలాంధ్ర - బనగానపల్లె : రాష్ట్ర మంత్రి బీ.సీ.జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలో శరవేగంగా పారిశుద్ధ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బనగానపల్లె పట్టణంలోని 9వ వార్డులో బీరువాల పుల్లారెడ్డి ఫ్యాక్టరీకి ఎదురుగా ఉన్న ఒక కాలువ గత 9సంవత్సరాల నుండి బూడిపోయిన కాల్వను గత ప్రభుత్వ గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యంతో పట్టించుకోలేదు. గ్రామపంచాయతీ ఈవో సతీష్ కుమార్ రెడ్డి దృష్టికి కాలనీ ప్రజలు తీసుకొని పోగా వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారముగా శుక్రవారం నాడు పంచాయతీ పారిశుధ్య కార్మికులు కాలువలోని చెత్తను బయటికి తీయడం జరిగింది. 9 వవార్డు లోని ప్రజలు తొందరగా సమస్యను పరిష్కరించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని తహసిల్దార్ బాలిశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలాయపల్లి గ్రామ సచివాలయం నందు ఆయన ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. చింతలయపల్లి,మదనంతపురం, రాఘవరాజు పల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు. ఏడు మంది రైతులు భూమి,రస్తా తదితర సమస్యలపై అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రీ సర్వేలో నెలకొన్న సమస్యలతో పాటు ఆయా గ్రామాలలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో మండల సర్వేయర్ సరిత, విఆర్ఓ గౌతమి, టిడిపి నాయకులు జయలక్ష్మి రెడ్డి, ప్రకాష్ రెడ్డి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - డోన్ : చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పట్టణ సిఐ ఇంతియాజ్ బాషా అన్నారు. డోన్ హ్యాండ్స్ కార్యాలయం లో ప్రాజెక్టు మేనేజర్ మధు కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ హనీఫ్‌ల ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్స్ వారికి చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఇంతియాజ్ భాషా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్‌కి కూడా సమాజంలో సమానంగా బ్రతికే హక్కులు ఉన్నాయని, చట్టం ప్రతి ఒక్కరికి వర్తిస్తుందన్నారు. అనంతరం హిజ్రాల నాయకులైన తులసమ్మ ముంతాజ్ సోని లకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హాండ్స్ సిబ్బంది ,విశ్వరాజు, సరస్వతి, షాజహాన్, సోఫియా, మౌనిక, అఫ్రీన్ , విజయలక్ష్మి, శాంతి తదితర హిజ్రాలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలోని యాస్పిరేషనల్ మండలాల సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారులను ఆదేశించారు. శుక్రవారం యాస్పిరేషనల్ బ్లాక్స్ అభివృద్ధి అంశంపై ఢిల్లీ నుండి నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని హొళగుంద, మద్దికెర, చిప్పగిరి మండ లాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జలజీవన్ మిషన్ ద్వారా ఈ మండలాల్లో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుకు ప్రత్యేకంగా టెండర్ పిలిచి పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు. స్వచ్ఛభారత్ మిషన్ క్రింద వ్యక్తిగత మురుగు దొడ్లు త్వరగా పూర్తిచేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.భారత సంచార నిగం లిమిటెడ్ ద్వారా గ్రామ పంచాయతీ కార్యాలయాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద గృహాలను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులకు వ్యాధులు రాకుండా పశువులకు టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. భూమి సారవంత పరీక్షలు పీఎం కిసాన్ లబ్ధిదారుల వివరాలను పిఎం కిసాన్ డాష్ బోర్డులో పొందుపరిచాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఆదేశిం చారు. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఇన్చార్జ్ సీపీవో భారతి, ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్ నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, డీఈఓ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ రూ.3,580 కోట్లను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కర్నూలు నగరంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను విడుదల చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క ఫీజును విడుదల చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇప్పటికి ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.2100 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రూ.1480 కోట్ల వసతి దీవెన పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు ఇవ్వగలం పాదయాత్రలోపై చదువులకు శాపంగా మారిన జీవోలను రద్దు చేస్తామని చెప్పి ఇప్పటివరకు రద్దు చేయలేదన్నారు. జీవో నెంబర్ 77 ను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు తల్లికి వందనం నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అభి, సి.అశోక్, విజయ్, ఈశ్వర్, చరణ్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి : జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర - ఆదోని : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల పార్లమెంటులో అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ పట్టణ సమితి కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో కోట్ల సర్కిల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పట్ల అవహేళన చేస్తూ మాట్లాడడం దారుణమన్నారు. విదేశాలలో అంబేద్కర్ అంటే ఎంతో గౌరవం ఉందని, అమిత్ షా మాట్లాడిన మాటలు దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తిన్నాయని, తక్షణమే ఆయనను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు మొదటి నుండి అంబేద్కర్ అంటే గిట్టదని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని దేశ ప్రజల మీద రుద్దాలని, మనువాదాన్ని, మనుస్మృతిని, అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు బసాపురం గోపాల్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్, లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, వెంకన్న భీమేష్, జిల్లా సమితి సభ్యులు షేక్షావలి, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అంజిత్ గౌడ్ రమేష్,ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్, దస్తగిరి, లింగప్ప, సీపీఐ నాయకులు నాగరాజు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాధం డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి జగన్నాధం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం దుర్మార్గమన్నారు. రాజ్యాంగ నిర్మాణ అమిత్‌షాను వెంటనే ప్రధాని నరేంద్రమోడీ భర్తరఫ్ చేయాలని కోరారు. బీజేపీ రాజ్యాంగంపై నమ్మకం లేదని, మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగ మార్చాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగపై, దానిని రచించిన అంబేద్కర్‌పై గౌరవంలేని వ్యక్తి ఈ దేశానికి హోంశాఖ మంత్రిగా ఉండటం దురదృష్టకరమన్నారు. గుజరాత్ రాష్ట్రంలో అనేక క్రిమినల్ కేసులు అమిత్‌షాపై ఉన్నాయ న్నారు. అమిత్‌షా వెంటనే క్షమాపన చెప్పాలన్నారు. దళితు డైన అంబేద్కర్ పట్ల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దుర్మార్గంగా వ్యవహించాడని వెంటనే అతనిని మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి సీ మహేష్ డిమాండ్ చేశారు. అమిత్‌షా వెంటనే దేశప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం అమిత్‌షా చిత్రా లను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ సీపీఐ, డిహెచ్‌పీఎస్ నాయకులకు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్య క్షులు శ్రీనివాసులు, సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాస రావు, ఏఐవైఎఫ్ నాయ కులు బీసన్న, ఈశ్వర్, కోటమ్మ, ధనలక్ష్మీ, నల్లన్న, కుమారరాజు, మల్లిఖార్జున, సీపీఐ, డీహెచ్‌పీఎస్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలంటూ నగరంలోని పాత బస్టాండు అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ ఎస్టీ లాయర్స్ ఫోరం ఫౌండర్ వై.జయరాజ్ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. డౌన్ డౌన్ అమిత్ షా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, ప్రజా పరిరక్షణ కాపాడుకుందాం అంటూ నినాదాలు చేశారు. ప్ల కార్డులు పట్టుకొని న్యాయవాదులు, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు క్రాంతి కుమార్, ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ మాజీ మెంబర్ ఎరుకల రాజులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. సమాజంలో ఎప్పటికప్పుడు వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో కులాలు, మతాలకు విభేదాలు తీసుకొని వచ్చే ప్రయత్నంలో బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు సంబుద్దిన్, కృష్ణమూర్తి, నాగేంద్రనాథ్ యాదవ్, సీనియర్ న్యాయవాది ఎం.సుబ్బయ్య, బి.చంద్రుదు, పి.దస్తగిరి, రవి, రఘు, జాన్, నిత్యజీవన్ రాజ్, కరీముల్లా, రవికుమార్ పాల్గొన్నారు.

13వ రోజు విరాళాల సేకరణ

విశాలాంధ్ర - కర్నూలు : సీపీఐ కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో 13వ రోజు ఇంటింటా విరాళాల సేకరణ కార్యక్రమం సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం 20వ వార్డులోని మల్లారెడ్డి వెంచర్, శిల్పా టౌన్‌షిప్ ఏరియాలలో ఇంటింటా విరాళాల సేకరణ కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్‌తోపాటు అంబేద్కర్ నగర్ శాఖ కార్యదర్శి సత్యం, మహిళా సంఘం నాయకురాలు సుధాదేవి, లక్ష్మి విరాళాల సేకరణలో పాల్గొన్నారు. అశోక్ నగర్ ఏరియాలో సీపీఐ నగర కార్యవర్గం సభ్యులు ఎ.ఈశ్వర్, ఎం నల్లాన్న ,ధర్మపేట శాఖ కార్యదర్శి నాగరాజు, రంగన్న 13వ రోజు విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పునర్వినియోగ ప్రక్రియ ప్లాంటును బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నిర్మాణ రంగ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి పునర్వినియోగ ప్రక్రియను బలోపేతం చేయాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం 19వ వార్డు జోహరపురం రహదారిన ఉన్న డంప్ యార్డులోని కన్‌స్ట్రక్షన్ అండ్ డెమొలిషన్ వేస్టేజ్ రీసైక్లింగ్ ప్లాంటును పరిశీలించి, ఇటీవల చేపట్టిన మరమ్మత్తు పనులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణానికి మేలు చేకూర్చే సీఎడీడబ్లూ రీసైక్లింగ్ ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఇది ఎంతగానో అవసరమని, కుప్పలుతెప్పలుగా పేరుకుపోతున్న భవన నిర్మాణ, కూల్చివేత వంటి నిర్మాణ రంగ వ్యర్థాలను కొత్త రూపంలో పునర్వినియోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డీఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, సూపర్వైజర్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పురపాలక ఎస్టీయూ రాష్ట్ర కన్వీనర్ వీర చంద్ర యాదవ్, ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు, ఎస్టీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ పట్టణ అధ్యక్షుడు రవి అధ్యక్షతన ఎస్టీయూ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు పొందుపరిచిన ప్రతి హామీలను అమలు చేయాలన్నారు. 30 శాతం మధ్యంతర భృతి, ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు వివిధ బకాయిలు రూ.21 వేల కోట్ల చెల్లింపుపై కార్యచరణ ప్రకటించాలన్నారు. గురురాజా, మధుసూదన్ రావు, వెంకట రామిరెడ్డి, విజయ్, జయరామ్, శ్రీరాములు, నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు శిక్షణ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు 16 నుంచి శుక్రవారం వరకు కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి కార్యాలయ భవనం లో జరిగిన శిక్షణ కార్యక్రమము ముగింపు కార్యక్రమానికి ముఖ్య అధితిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి.కభర్ది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్నీ జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశ పెట్టాలని తీర్మానించింది అన్నారు. కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులు పాల్గొన్నారు.

శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆస్పరి: ఈ నెల 26న సీపీఐ వందేళ్లలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన సీపీఐ శత జయంతి ఉత్సవాలలో ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి విరుపాక్షి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాన్ని కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి 2025 డిసెంబర్ 26 నాటికి వందేళ్లలోకి అడుగుపెడుతుందని తెలిపారు. 26న గ్రామ గ్రామాన సీపీఐ పతాక ఆవిష్కరణలు చేసి సభలు, సమావేశాలు నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు కోరారు. సీపీఐ నాయకులు హను మంతు, చంద్రశేఖర్, హరి, రామకృష్ణ, మల్లికార్జున, పాండు, రామయ్య, కృష్ణలు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ఆస్పరి: రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశం రైతుల ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికేనని టీడీపీ మండల కన్వీనర్ వరమా రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోనే హలిగేర గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారి మహేశ్వరి ఆధ్వర్యంలో రెవిన్యూ గ్రామ సభను నిర్వహించారు. ముందుగా సమస్యలు ఉన్న రైతులందరూ వివరాలతో కూడిన దరఖాస్తులను అధికారులకు అందజేశారు. చుక్కల భూముల సమస్య, సర్వే నెంబర్లు వేరువేరుగా ఉండడం ఈ సమస్యలన్నిటిని అధికారుల ఆదేశాల మేరకు 15 రోజుల లోపల పరిష్కారం చూపుతామని రైతులకు తెలిపారు.మండల తహశీల్దార్ శివ శంకర్ నాయక్, ఎంపీటీసీ రహితుల్లా, సర్పంచ్ లింగమ్మ తనయుడు నాయుడు, మండల సర్వేయర్, వీఆర్వో మహేశ్వరి పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారమివ్వాలి

విశాలాంధ్ర -ఓర్వకల్లు: ఏపీ ఐఐసీ, జయరాజ్ స్టీల్ ప్లాంట్ లో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి సుధాకర్ కోరారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల సహాయ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఏపీఐఐసీలో గుట్టపాడు గ్రామంలో రైతుల నుండి వందల ఎకరాలు సేకరించి ఇంతవరకు వరకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని అదేవిధంగా గతంలో చాలామంది రైతుల దగ్గర రెండు ,మూడు ఎకరాల భూమి ఉంటే రైతుల పాసుబుక్కుల్లో ఉన్న గత ప్రభుత్వ హయాంలో అప్పుడున్నటువంటి ఉన్నటువంటి అధికారులు మీకు భూమి లేదు మీకు రెండు ఎకరాలు కాదు, 40 సెండ్లు 30 సెంట్లు అని చాలామంది రైతులను మోసం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద నరసింహుడు, వలి, జయన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

వైసీపీ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర- వెల్దుర్తి: మండల కేంద్రంలో వైసీపీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలలోనే ప్రజల్లో పూర్తి వ్యతిరేకత మొదలైందన్నారు. అనంతరం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ రంగన్న, జడ్పీటీసీ ససుంకన్న పాల్గొన్నారు.

మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - దేవనకొండ: నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం పట్ల నిరంతర పోరాటాలు కొనసాగించాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ 9వ మండల మహాసభ మండల అధ్యక్షుడు ఎం.రామాంజనేయులు అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలోని యువత ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ నిరంతర పోరాటాలు కొనసాగించాల న్నారు. మండలంలో యువత కోసం, విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకు మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ యువతను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం పట్ల, మౌలిక వసతుల కల్పన కోసం, గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు కోసం పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు రవికుమార్, రామాంజి, పరమేష్, నరేష్, మద్దిలేటి, భాస్కర్, రమేష్, వీరేష్, శ్రీనివాసులు, నరసింహులు, మహబూబ్ బాషా, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

మండల నూతన కమిటీ ఎన్నిక : మండల అధ్యక్షులుగా ఎం.రామాంజనేయులు, ఉపాధ్యక్షులు గా అశోక్, నరేష్, రమేష్, మండల కార్యదర్శిగా బి.రవి కుమార్, సహాయ కార్యదర్శులుగా నరసింహులు, భాస్కర్, మహబూబ్ బాషా, కోశాధికారిగా ఎం.వంశీలతో పాటు 21 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

క్లస్టర్ యూనివర్సిటీ లైబ్రేరియన్‌గా మద్దయ్య

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : క్లస్టర్ యూనివర్సిటీ లైబ్రేరియన్‌గా డాక్టర్ మద్దయ్య మాదిగ నియమితులయ్యారు. ఉప కులపతి డివిఆర్ సాయిగోపాల్ ఆదేశాల మేరకు కులసచివులు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు నియామక పత్రం అందజేశారు. డాక్టర్ మద్దయ్య మాదిగ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయం లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. క్లస్టర్ విశ్వవిద్యాలయంలోని మూడు గ్రంథాలయాలను ఆధునీకరించి నేటి అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చూడాలని వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, కులసచివులు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మద్దయ్యకు సూచించారు.

క్లస్టర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా: క్లస్టర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా జయలక్ష్మి నియమితులయ్యారు. ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ ఆదేశాల మేరకు కులసచి వులు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు నియామక పత్రం అందజేశారు. ఈమె క్లస్టర్ యూనివర్సిటీ కేవీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర విభాగంలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. క్లస్టర్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ 7 యూనిట్లను బలోపేతం చేయాలని, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ జూని యర్ కాలేజీలకు ఎన్ఎస్ఎస్‌ను విస్తరింప జేయాలని వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, కులశ సచివులు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు జయలక్ష్మికి సూచించారు.

జిల్లా అధ్యక్షుడుగా రాచపాటి హనుమంతు

విశాలాంధ్ర - తుగ్గలి: వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ వలంటీర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడుగా తుగ్గలి మండలం శభాష్‌పురం మాజీ సర్పంచ్ రాచపాటి హనుమంతును నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భగా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహనరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్, ప్రజా ప్రతినిధులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హనుమంతు కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ

విశాలాంధ్ర-గూడూరు: మున్సిపల్ కార్మికులు 10 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించి శుక్రవారం నుంచి విధుల్లోకి చేరారు. కార్మికుల సమస్యలపై గురువారం రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు కొలిక్కి రావడంతో గూడూరులో మున్సిపల్ కార్మికులు సమ్మె విర్మించినట్లు ఇంజనీరింగ్ కార్మిక విభాగం అధ్యక్షులు అరవింద్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిందని, ఇందులో భాగంగానే సమ్మె విరమించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేస్తే మరల ఉద్యమం చేస్తామని స్థానిక కార్మికులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రభాకర్, షబ్బీ భాష, హరిబాబు, ఖాజా హుస్సేన్, మధు, రజాక్, పఠాన్, అరవిందు, బసవరాజు, అలీ బాష, జయన్న తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - పెద్ద కడబూరు: మండల పరిధిలోని చిన్న తుంబలం గ్రామంలో శుక్రవారం ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మహ్మద్ ఉసేన్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ నూతన గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ హాజరయ్యారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా లింగనాయుడు, కార్యదర్శిగా దేవరాజు, సహాయ కార్యదర్శిగా ఈరన్నను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు షేక్షావలి, కార్యదర్శి షేక్ హజరత్ బాష, సహాయ కార్యదర్శి అల్లా బకాష్, దావూద్ అలీ, అమాన్, హుస్సేన్ బాష తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - మంత్రాలయం: మండలంలో పరమాం దొడ్డిలో తాగునీటి సమస్య, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి డి.విజయభాస్కర్ యాదవ్ ఆరోపించారు. ఎంపీడీవోకు వినతి పత్రాన్ని సీపీఐ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమాణు దొడ్డి గ్రామంలో తాగినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని, హౌసింగ్ బిల్లులు మంజూరు చేయడం, గోకులం షెడ్డు బిల్లులు మంజూరు చేయడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు లక్ష్మణ్ నాయక్ ఉన్నారు.

అనాధ పిల్లల చదువులకై విరాళం

విశాలాంధ్ర - చిప్పగిరి: మండల కేంద్రంలోని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు క్రిస్మస్, ఫాతిమా స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమాని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలం టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా విద్యా దానం గొప్పదని ఆయన తెలియజేశారు. అనంతరం ఫాతిమా స్కూల్ నందు చదువుకుంటున్న రామదుర్గం చర్చి ఆశ్రమం నందు ఉన్న 16 మంది అనాధ ఆడపిల్లలకు ప్రతి సంవత్సరం గుమ్మనూరు నారాయణ రూ.50 వేల విద్యను అభ్యసించుటకై విరాళంగా పాఠశాల యజమాన్యానికి అందజేయడం జరుగుతుంది. ఆలూరు విల్డ్ ప్లాంట్ గిరి ఫాతిమా స్కూల్ వాటర్ ప్లాంట్‌కు రూ.50 వేలు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు

రుణాలను సకాలంలో చెల్లించాలి : మేనేజర్

విశాలాంధ్ర - సి.బెళగల్: పొదుపు మహిళలు గ్రూపుల ద్వారా తీసుకున్న రుణాలను సమయానికి సక్రమంగా చెల్లించాలని గ్రామీణ బ్యాంకు మేనేజర్ అమిత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో రమేష్ అధ్యక్షతన పొదుపు గ్రూపుల, బీవీకేల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఐఎఫ్, శ్రీనిధి, వ్యక్తిగత రుణాలు, ఉన్న రుణాలు ఉపాధి రుణాలను తీసుకొని, ఆ రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు ఆదాయాలకు తోడ్పాటు అందించాలని వారు అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అడ్వాన్స్ ట్రీట్ మెంట్‌తో మెరుగైన చికిత్సతో రోగి ఆరోగ్యం మెరుగు

విశాలాంధ్ర - కర్నూలు : అడ్వాన్స్ ట్రీట్ మెంట్‌తో రోగికి మెరుగైన చికిత్స అందించడం ద్వారా రోగి ఆరోగ్యం మెరుగు పడిందని డాక్టర్ విశ్వేశ్వరన్ అన్నారు. శుక్రవారం నగరంలోని యశోధ హాస్పిటల్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. గత నెలలో జిల్లాలోని గోనెగండ్లకు చెందిన నరసింహులుకు పూనెలో రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు. కర్నూలలోని వైద్యశాలలో చికిత్స చేశారని తెలపారు. సివిల్ ఇంజనీర్ అయిన రోగి నరసింహకు ప్రమాదంలో బహుళ ప్రధాన అవయవ తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. మెరుగైన చికిత్స కోసం సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్‌కు తీసుకురావడం జరిగిందన్నారు. యశోద హాస్పిటల్‌లో రోగికి కాలేయం, పిత్తాశయం, ప్లీహము, మూత్రపిండాలు, పక్కటెముకల పగుళ్లతో ఛాతీ గోడ, ఊపిరితిత్తుల గాయం, ఎడమ దిగువ అవయవ ఎముక పగుళ్లతో పొత్తికడుపులో గాయం అయినట్లు గుర్తించామన్నారు. వైద్యశాలలో రోగికి బహుళ క్రమశిక్షణా బృందం పర్యవేక్షణలో ఐసీయూలో ఉంచి మెరుగైన చికిత్స అందించడం జరిగిందన్నారు. రోగికి ఇన్ఫెక్షన్లు, చీము కారడం, ఫ్రాక్చర్ ఫిక్సేషన్ కోసం విస్తృతంగా చికిత్స అందించారు. చివరకు ఇంటి వాకింగ్‌కు డిశ్చార్జ్ చేయబడ్డారని తెలిపారు. ప్రమాదం నుండి కోరుకున్న సివిల్ ఇంజనీరు నరసి ంహులు తండ్రి రామచంద్రాచారి మాట్లాడుతూ తన రోడ్డు ప్రమాదంలో తన కుమారుడు తీవ్రంగా గాయపడ్డారన్నారు. శరీరంలో చాలా అవయవాలు ఇన్‌పెక్షన్‌కు గురైనట్లు వైద్యులు తెలిపారన్నారు. సోమాజిగూడలోని యశోధాహస్పిటల్ వైద్యులు ప్రత్యేక దృష్టి పెట్టి సీరియస్ డాక్టర్ల పర్యవేక్షణలో అడ్వాన్స్ ట్రీట్ మెంట్ ఇవ్వడంతో ఈరోజు మా అబ్బాయి వాకింగ్ చేయగలుగుతున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించడంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ద్విచక్ర వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అన్నారు. శుక్రవారం హెల్మెట్ ధరించడం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకే నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్, కలెక్టరేట్ మీదుగా సి.క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే కర్నూలు ట్రాఫిక్ పోలీసులతో అవగాహన ర్యాలీ చేపట్టామన్నారు. జాతీయ, రాష్ట్ర రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే మరణి స్తున్నారన్నారు. బైక్‌లు నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు. యువత అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలను డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడకూడదన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి తెలియజేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా, మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయకుండా, పరిమితికి మించి వెళ్ళకుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ జె.బాబు ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, కర్నూలు పట్టణ సీఐలు నాగరాజారావు, శేషయ్య, చంద్రబాబునాయుడు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నగర పాలకకు చెందిన క్రీడా ప్రాంగణాలను లీజుదారులు పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ క్రిష్ణ సూచించారు. శుక్రవారం 19వ వార్డు జోహరపురం రహదారిన ఉన్న ఇండోర్ స్టేడియం, స్కేటింగ్ రింక్‌లను అదనపు కమిషన్ పరిశీలించారు. వాటి పన్ను, లీజు బకాయిలపై ఆరా తీశారు. సకాలంలో నగరపాలకుకు పన్ను, లీజు రుసుములను చెల్లించాలని, లీజుకు తీసుకున్న ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సక్రమంగా నిర్వహించకపోయిన, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, ఆర్ఐ భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను సందర్శించిన సీఈవో

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : కర్నూలు జిల్లా పరిషత్తు సీఈవో నాసరా రెడ్డి శుక్ర వారం కర్నూలు మండల పరిషత్తు కార్యాలయంను ఆకస్మికంగా సందర్శించడం జరిగినది. అనంతరం నంద నవల్లి గ్రామ సచివా లయంను సందర్శించి ప్రభుత్వం చేపట్టిన వివిధ సర్వేల గురించి గ్రామ సచివాలయ సిబ్బందితో విచారించి, అక్కడే నిర్వహింపబడుచున్న ఆదార్ శిబిరంను పరిశీలించి, సర్వేలను త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శిని, గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో రఘునాథ్, ఐఓఆర్డీ అనురాధ, నందనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ తీరు ఆక్షేపితం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: పార్లమెంట అవరణంలో రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మండిపడ్డారు... బాధ్యత గల ఎంపి పదవిలో ఉన్న రాహుల్ గాంధీ తోటి ఎం.పీల పై దాడి చేయడం అమానుషమైన ఘటన అని ఓ ప్రకటనలో తెలిపారు. గొప్ప రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబంలో జన్మించిన ఆయన వీధి రౌడీలా ప్రవర్తించడం విచారకరమన్నారు. రాహుల్ గాంధీ దాడిలో బిజెపి ఎంపీ ప్రతాప్ సారంగి తీవ్రంగా గాయపడగా, మరో ఎంపీ గాయపడ్డారన్నారు. రాహుల్ గాంధీపై స్పీకర్ తో పాటు, పోలీస్ స్టేషన్లో ఎన్డీయే ఎం.పీలం ఫిర్యాదు చేశామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాహుల్ గాంధీపై స్పీకర్ తగిన చర్యలు తీసుకోవాలని ఎం.పి నాగరాజు కోరారు.

రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు : గుట్టపాడు గ్రామంలో పొలాలకు సంబంధించిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సదస్సులో గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు శ్రీరాములు, రాజన్న, జయన్న, నరసింహ రాజు, లక్ష్మన్న, రాముడు, మద్దిలేటిలు తహశీల్దార్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్టపాడు గ్రామంలో ఏపీఐఐసీ వారు సేకరించిన పొలంలో కొంతమంది రైతులకు సరైన నష్టపరిహారం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరి కొంతమంది పొలాలు సాగు చేసుకుంటున్నప్పటికీ గతంలో కొంతమంది అధికారుల తప్పిదాల వలన పట్టాలు ఇవ్వకపోవడంతో ఆ రైతులకు నష్టపరిహారం అందలేదని, గ్రామ పొలిమేరలో రైతుల పొలాలలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు టవర్లను నిర్మిస్తున్నారని, ఆ టవర్స్ మధ్యలో వైర్ల కింద ఉన్న పొలాలకు సరైన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అదేవిధంగా స్మశానం స్థలాన్ని సర్వే చేయించి సరిహద్దులను నిర్ణయించి, స్మశానానికి రోడ్డు, నీటి వసతులను కల్పించి, స్మశానం చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో ఈ నెల 13,14, తేదీన దిగువ పేటలో సీసీ రోడ్డు మీద మోటార్ సైకిల్‌పై వెళుతున్న సందర్భంగా అక్కడే ఉన్న నలుగురు వ్యక్తులు సీసీ రోడ్డు వేసి రెండు రోజులు కాలేదని ఘర్షణకు పాల్పడిన సంఘటన తెలిసిందే. ఎస్సీ కులం పేరుతో దూషించిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంది మడుగుల రమేష్ అన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గిడ్డయ్య, మద్దిలేటి, రమణ, ప్రకాష్ ,వెంకటేశ్వర్లు, ప్రసాద్, సామెల్ పాల్గొన్నారు.

అంధుల పాఠశాలకు చేయూత

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: కర్నూలు నగర సమీపంలోని వసుపల గ్రామంలో ఉన్న అంధుల పాఠశాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కడివెళ్ళ విద్యార్థులు రూ.10 వేలను తమ గ్రామాల్లో నివసిస్తున్న ప్రజల నుండి వసూలు చేసి అంధుల పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. గతవారం క్రితం అందుల పాఠశాల నిర్వహకులు కడివెళ్ల పాఠశాలకు వచ్చి తాము నిర్వహిస్తున్న అందుల పాఠశాలకు చేయూతనివ్వాలని విద్యార్థులను కోరగా విద్యార్థులు కొందరు తమ గ్రామంలో నివసిస్తున్న ప్రజల నుండి వసూలు చేస్తామని హామి ఇచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారము విద్యార్థులు నేడు తాము సేకరించిన రూ.20 వేలను శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులచే నిర్వాహకులకు అందజేశారు. విద్యార్థులు చేసిన ఈ సహకారానికి అందుల పాఠశాల నిర్వాహకులు విద్యార్థులకు ప్రశంసా పత్రము, మెడల్, మెమెంటో బహుమానంగా ఇచ్చారు. ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు ప్రసన్న రాజు, శ్రీనివాసులు, రాజు, ప్రవీణ్, నాగరాజు రావ్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జీజీహెచ్‌లో మరో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శుక్రవారం ఉదయం జనరల్ సర్జన్ హెచ్ఓడీ డాక్టర్ పి.హరిచరణ్ ఆధ్వర్యంలో మరో అరుదైన శాస్త్ర చికిత్సను విజయవంతం కావించారు. తెలం గాణ రాష్ట్రం గద్వాల జిల్లా మానవపాడు మండ లం ఉండవల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆకాష్ గత ఆరు నెలలుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుండే వాడు. సరిగ్గా ఆహారం తినక దాదాపుగా 10 కేజీల బరువు కూడా తగ్గడమే కాకుండా రక్తహీనతతో బాధ పడు తూనే వాడు. 16వ తారీఖున ఉదయం కర్నూ లు జనరల్ హాస్పిటల్‌లో చికిత్స కోసం రాగా అన్ని రకాల పరీక్షలు చేసి నేను ఉదయం డాక్టర్ పి.హరి చరణ్, వారి వైద్య బృందం ఆధ్వర్యంలో సర్జరీ చికిత్సను విజయవంతం చేశారు. ఆయన మాట్లాడుతూ అత్యంత ఆశ్చర్యకరంగా చిన్న ప్రేగులోకి మరో చిన్న ప్రేకి వెళ్లి భోజనం కిందికి పోకుండా ఆపేదని, లోపలికి వెళ్ళిన చిన్నప్రేగును మొత్తం బయటకు తీసి చూడగా అందులో పెద్ద గడ్డ ఉన్నట్లు ఆయన తెలిపారు దీనిని మెడికల్ భాషలో ఇలియాల్ ఇంటర్నెట్ షిప్ అంటారని తెలిపారు. మామూలుగా చిన్న ప్రేగు పెద్ద ప్రేగులోకి వెళ్తుంది. ఇది ఎక్కువగా చిన్న పిల్లల్లో వస్తుంటుందని, పెద్దవాళ్ళకి రావడం అనేది తమ వైద్య బృందాన్ని ఆశ్చర్య పరిచింద న్నారు. ఈ ఆపరేషన్ కార్య క్రమంలో ఎస్-1 వైద్యులు డాక్టర్ పి.హరిచరణ్‌తో పాటుగా డాక్టర్ విజయబాబు, డాక్టర్ నరేష్, డాక్టర్ అబ్దుల్ అహ్మద్, డాక్టర్ హీరేష్ రెడ్డి, డాక్టర్ అనంత నాగ్, డాక్టర్ సంగీత, అనస్తీసియా సర్జరీ సీనియర్ రెసిడెంట్ డాక్టర్ బోన్, డాక్టర్ రాజ్ కిరణ్, డాక్టర్ కొండారెడ్డి పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తుగ్గలి: మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో ఎంజీఎన్నార్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డును ఎమ్మెల్యే శ్యాం కుమార్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లలో ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అందు కోసం ఎంజీఎన్నార్ఈజీఎస్ నిధులతో గ్రామా లలో పాడి రైతులకు మినీ గోకులం షెడ్లు నిర్మించుకోవడం కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే గ్రామాలలో మంజూరైన సీసీ రోడ్లు 90 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ రాష్ట్ర టీడీపీ మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, పాటిల్ ఈశ్వర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, తిమ్మయ్య చౌదరి, మనోహర్ చౌదరి, వెంకట పతి, కోటేశ్వర గౌడ్, మిద్దె, వెంకటేశ్వర్లు, సత్య ప్రకాష్, రంగారెడ్డి, చక్రపాణి, జి.రాము, దామోదర్, డీలర్ సుంకన్న, గువ్వల నాగార్జున, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పత్తికొండ: గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని నలకదొడ్డి గ్రామంలో రూ.10 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్లను, 10 గోకుల షెడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇంటింటికి కులాయి కనెక్షన్, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్, టీడీపీ జిల్లా ఉపాధ్య క్షులు సాంబశివారెడ్డి, నాయకులు కుబేర్ నాథ్, రఘు శేఖర్, రాజశేఖర్, తిరుపాల్, శ్రీనివాసులు, వెంకటపతి, ఈశ్వరప్ప, రాజు పాల్గొన్నారు.

లిటిల్ ఏంజెల్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణానికి చెందిన లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు కరాటే పోటీల్లో గెలుపొంది తమ సత్తా చాటారు.న్యూఢిల్లీ ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియం నందు జరిగిన 27వ జాతీయస్థాయి టైక్వాండో పోటీల్లో వెలుగోడు పట్టణానికి చెందిన లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు వై నాగ జస్వంత్ రెడ్డి 85 కేజీల కేటగిరి నందు పాల్గొని బంగారు పతకం, ఎస్ ఇర్ఫాన్ 75 కేజీల కేటగిరి నందు పాల్గొని కాంస్య పథకం, ఎస్ తేజస్ గౌడ్ 40 కేజీల కేటగిరి నందు పాల్గొని కాంస్య పథకం, అలాగే లిటిల్ ఏంజెల్స్ కరాటే అకాడమీ నందు శిక్షణ పొందిన డిపాల్ పాఠశాల విద్యార్థి సాయి చరణ్ 50 కేజీల కేటగిరి నందు పాల్గొని కాంస్య పథకం మరియు నంద్యాల పట్టణానికి చెందిన రాజా వివేక్ 60 కేజీల కేటగిరి నందు బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా లిటిల్ ఏంజెల్ పాఠశాల కర స్పాండెంట్ డాక్టర్ ఎం.ఎఫ్ ఇమాన్యుల్ విజయం సాధించిన విద్యార్థులతో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎంఎఫ్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని వాళ్ల వ్యక్తిత్వ వికాసానికి, శారీరక ధృఢత్వానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తమ పాఠశాలలో ఉన్నతమైన విద్యతోపాటు క్రీడాలను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కృషిచేసిన మాస్టర్ జయచంద్ర గౌడ్‌ను ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో మేడం శ్రీమతి అప్పియ ప్రశాంత, అనిల్ కుమార్ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక స్థలం మంజూరు చేయండి

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని సమ్మత గేరీలో స్మశాన వాటిక స్థలాన్ని మంజూరు చేయాలని ప్రజలు శుక్రవారం రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్నారు. రెవెన్యూ సదస్సుకు హాజరైన హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్డిప్యూటీ కలెక్టర్ టి.అజయ్ కుమార్‌కు ప్రజలు స్మశాన వాటిక స్థలం మంజూరు, పొలం రాస్తా నిర్మాణం, కొత్తగా ఎస్ఎస్సీ ట్యాంక్ నిర్మించాలంటూ విజ్ఞప్తి చేశారు. ఎస్ఎస్ ట్యాంక్ పూర్తిగా అధ్వానంగా ఉందని, వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది తప్పడం లేదని ప్రజలు అన్నారు. పొలాలకు వెళ్లే రస్తాలు అధ్వానంగా ఉన్నాయని, పంట పొలాలను తరలించాలంటే చాలా కష్టంగా ఉందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. స్మశాన వాటిక స్థలానికి ఎవరైనా దాతలు ముందుకు వస్తే అనుకూలంగా ఉంటుందని అన్నారు. రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ సతీష్, సర్పంచ్ టి.శోభ, గ్రామ పెద్దలు కంబిరెడ్డి, సీతయ్య, గాదిలింగప్ప, వీఆర్ఓ నాగరాజ్, విలేజ్ సర్వేయర్ సలీం, వీఆర్ఏ మౌలాలి, భీమలింగ పాల్గొన్నారు.

కౌలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: కౌలు రైతులకు ఇచ్చే కౌలు రుణాలను కౌలు రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎల్.వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండాపురం గ్రామం నందు సేంద్రియ పద్ధతుల ద్వారా రైతులు సాగు చేస్తున్న వరి ధాన్యాన్ని జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తో కలిసి పరిశీలించడం జరిగింది. అనంతరం ఆమె అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ ఎలాంటి ఎరువు, పురుగు మందులు లేకుండా సాగు చేస్తున్న వరి విత్తనాల ధాన్యాన్ని సేకరించి బెంగళూరు టెస్టింగ్ ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. అనంతరం సేంద్రియ వ్యవసాయ ద్వారా పండించిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ మాట్లాడుతూ రైతులు కౌలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవో హిమబిందు, ఎఫ్ఈఓ సీఈవో మధుసూదన్ రెడ్డి, రైతులు లింగన్న, రఘునాథరెడ్డి, మద్దిలేటి, హనుమంతు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలకు మారుపేరు కేక్ వాలా

విశాలాంధ్ర - బళ్లారి చౌరస్తా : నాణ్యత ప్రమాణాల్లో ఏమాత్రం రాజీ పడకుండా అందరికీ అందు బాటు ధరల్లో కేకులు, బిస్కెట్లు, చాక్లెట్లు అందించడం కేక్ వాలా బేకరీ యాజమాన్యానికే సాధ్యమని డి.ఎస్.పి బాబు ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎ.క్యాంపు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేక్ వాలా బేకరీని డీఎస్పీ ప్రారంభించారు. ముప్పా రాజశేఖర్, సురేష్ బాబు, కార్పొరేటర్ పద్మలత, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ 2025 నూతన సంవత్సర వేడుకలకు తాము సిద్ధంగా ఉన్నామని, నగర వాసులు కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బేకరీ నిర్వాహకులు మాట్లాడుతూ తమ సొంత పర్యవేక్షణలో అన్ని రకాల తయారు చేసిన ఉత్పత్తులను నిత్యం కొనుగోలుదారులకు అందుబాటు లోకి తీసుకురావడంతోనే తాము మూడో శాఖను ప్రారంభించామని తెలపడానికి తమకెంతో గర్వంగా ఉందన్నారు.

27న ఆర్ఎంపీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కనకాద్రి పల్లి గ్రామం అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణంలో ఈనెల 27న రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని మండల ఆర్ఎంపి వైద్యుల సంఘం సభ్యులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ రమేష్ బాబు, తహసిల్దార్ బాలిశ్వర్ రెడ్డి, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, ఎంఈఓ అబ్దుల్ కలాం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరి చరణ్ రెడ్డి తదితరులకు ఆర్ఎంపీ వైద్యులు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందించారు. ఆర్ఎంపి వైద్యులు హుస్సేన్ వలి, గౌడ్, దస్తగిరి, సుబ్బరాయుడు తదితరులు మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాలలో కెల్లా గొప్పదని తెలిపారు. రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఎరువుల దుకాణం తనిఖీ చేసిన ఏడీ

విశాలాంధ్ర - కోడుమూరు : మండల కేంద్రంలోని సంకల్ప ఎరువుల దుకాణాన్ని కర్నూలు డివిజన్ ఏడీ సాలురెడ్డి తనిఖీ చేశారు. శుక్రవారం మండలంలోని వర్కూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారిగా ఆయన హాజరయ్యారు. మండల వ్యవ సాయ అధికారి ఎన్ రవిప్రకాష్‌తో కలిసి పట్టణంలోని స్థానిక సంకల్ప ఎరువుల దుకాణంలో తనిఖీలు చేసి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సాలురెడ్డి మాట్లాడుతూ కాలం చెల్లిన మందులను దుకాణంలో ఉంచరాదని, రైతులకు ఇవ్వరాదని దుకాణ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రసాయనక ఎరువులను ఈపాస్ మిషన్ల ద్వారా మాత్రమే విక్రయించాలని సూచించారు. అంతకుముందు మండ లంలోని వర్కురు గ్రామంలో కర్నూలు డివిజన్ ఏడి సాలురెడ్డి మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్‌తో కలిసి రైతు సేవ కేంద్రాన్ని పరిశీలించారు. పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బంది అనూష, ప్రకాష్‌లను ఆదేశించారు.

వర్కురులో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - కోడుమూరు : రైతుల భూమి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సద స్సులలో భాగంగా మండల తహశీల్దార్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని వర్కురు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. శు క్రవారం వర్కురు గ్రామంలోని గ్రామ సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సుకు రెవెన్యూ సదస్సు ప్రత్యేక అధికారి,వ్యవసాయ శాఖ ఏడి సాలురెడ్డి,తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం 8వినతులు వచ్చాయని చెప్పారు. భూముల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ రవిప్రకాష్,రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి, వీఆర్వోలు శ్రీనివాసులు, నారాయణ, ఎల్లప్ప, మధు, పాండురంగడు, సర్వేయర్లు రాఘవేంద్ర,రుద్ర గౌడ్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలను నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కోసిగి : నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అన్నారు. శుక్రవారం కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ముందుగా కార్యాలయం ఆవరణంలో మొక్కను నాటి నీళ్ల పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు నిందితుల అరెస్టు కేసులో దర్యాప్తుల వాటి పురోగతిపై కేసులు ఫైళ్లను సున్నంగా పరిశీలించామని, ముఖ్యమైన కేసులు గ్రేవ్ కేసులను సమీక్షించామన్నారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ నివారణ చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ ప్రసాద్, డీసీఆర్బీ సీఐ గుణశేఖర్ బాబు, కోసిగి సీఐ బిఏ మంజునాథ్, కోసిగి ఎస్సై చంద్రమోహన్, పెద్ద కడబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తుడిచెర్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలు భూసమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తుడిచెర్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామంలో 5 మంది రైతులనుండి భూ వివాదాలకు సంబంధించిన అర్జీలను అందజెసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డిప్యూటీ తహశీల్దార్లు సత్య దీప్, నాగన్న, మండల సర్వేయరు అతీఫ్, వీఆర్వోలు ప్రవీణ్కుమార్,సాయిబాబ సచివాలయ సర్వేయరులు బాలుడు, కిషోర్ గ్రామ సర్పంచ్ బాలమద్దిలేటి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ఆదివారం కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో జూనియర్ బాలబాలికల రాష్ట్ర, జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక నిర్వహిస్తున్నారని కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ సుధాకర్, జాయింట్ సెక్రటరీ అమర్ ప్రకాష్ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. 2005 జనవరి 12వ తేదీ తర్వాత జన్మించిన వారు ఈ ఎంపిక పోటీలకు అర్హులని బాలురు 70 కేజీలూ బరువు కలిగి ఉండి 20 ఏళ్లలోపు ఉండాలని సూచించారు. బాలికలు 65 కేజీల బరువు కలిగి ఉండి 20 ఏళ్ల లోపు ఉండాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్లు 9701012329, 9849141547 సంప్రదించగలరని అన్నారు. ఎంపిక అయిన క్రీడాకారులకు జనవరి 3వ తేదీ నుండి ఐదవ తేదీ వరకు కర్నూలు జిల్లా కేఈ ఫార్మ్ హౌస్ గ్రౌండ్ నందు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను సెలెక్షన్ కమిటీ సభ్యులు గోవిందు, విజయ్, సురేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. 50వ నేషనల్ కబడ్డీ టోర్న మెంట్ హరిద్వార్ లో జనవరి 8 నుండి 11వ తేదీ వరకు గవర్న మెంట్ జరుగుతుందని తెలిపారు. ఆదోని నియోజకవర్గంలోని క్రీడా కారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

విశాలాంధ్ర-గూడూరు: ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలను వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. శుక్రవారం మండలంలోని చనుగొండ్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులుతో కలిసి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందులతో పండించే కూరగాయలు,ఆ కుకూరలతో అనేక రకాలు వ్యాధులు వస్తాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటాయని గుర్తు చేశారు. పతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జి వేణుగోపాల్, ఐసీఆర్పీ ఎస్కె మద్దిలేటి, బి.నాగేష్, అరుణ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.